తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం 4 ఫిబ్రవరి 2025 | పేజీలు : 08



Follow :



## పోలీసుల భారీ బందోబస్తు మధ్య
# హైడ్రా కూల్చివేతలు

*శంషాబాద్, ఫిబ్రవరి 3 (జనంసాక్షి) :*

**శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో హైడ్రా అధికారులు సోమవారం పోలీసుల భారీ బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు. సంపత్ నగర్, పార్కు స్థలాల్లో అక్రమార్కులు నిర్మాణాలు చేపట్టారు, ఊట్పల్లి లో రోడ్డును ఆక్రమించి అడ్డంగా గేటు ఏర్పాటు చేశారు. స్థానికులు హైడ్రా కు ఫిర్యాదు చేయడంతో అధికారులు విచారణ చేపట్టి నిర్మాణాలను కూల్చివేశారు. అడ్డు తగిలిన కబ్జాదారులను అదుపులోకి తీసుకొని నిర్మాణాలను నేలమట్టం చేశారు. ఉదయం నుంచి కొనసాగిన కూల్చివేతలు ప్రభుత్వ భూములలో, నాళాలు చెరువులు పార్కు స్థలాలను ఆక్రమిస్తే చర్యలు చేపడతామని హైడ్రాధికారులు హెచ్చరించారు.**





## కేంద్రం బడ్జెట్ అంటే బీజేపీ రాజకీయ
# లబ్ధి కోసమేనా?

- రంగారెడ్డి జిల్లా టీపీసీసీ అధ్యక్షులు చల్లా నరసింహా రెడ్డి
- కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పట్ల చూపిన వివక్షను నిరసిస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద టీపీసీసీ ఆధ్వర్యంలో ధర్నా



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03 (జనంసాక్షి):**

కేంద్ర బడ్జెట్లో తెలంగాణ పై వివక్షకు నిరసనగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ పిలుపు మేరకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పట్ల చూపిన వివక్షకు నిర్వహిస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా డీసీసీ అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా డీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ పైన కేంద్రం విద్వేషం చూపుతుంది. తెలంగాణ బీజేపీ ఎంపీలు ఇప్పటికైనా గొంతు ఎత్తాలి అన్నారు..గత 10 సంవత్సరాలుగా చూసుకుంటే బిజెపి మన తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని అన్నారు. అనేక విధాలుగా పలుమార్లు తెలంగాణ రాష్ట్రంపై బీజేపీ ప్రభుత్వం వివక్ష చూపిస్తుంది. బిజెపి పరిపాలనలో తెలంగాణకు అనేక విధాలుగా అన్యాయం జరుగుతూనే ఉంది. తెలంగాణ రాష్ట్రానికి కాజీపేట రైల్వే కోచ్ ఏర్పాటు కోసం అనేకసార్లు ఉద్యమం జరిగినా కూడా దాని గురించి పట్టించుకోలేదు. రాష్ట్రం విడిపోయిన తర్వాత మనకు రావాల్సిన వాటాలు, నిధులు రావడం లేదు. జిఎస్టి ద్వారా మన తెలంగాణ రాష్ట్రం నుండి లక్షల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వానికి వెళ్తే ఈసారి బడ్జెట్లో మనకు దాదాపు 40 వేల కోట్ల రూపాయల బడ్జెట్ రావడం ఎంతవరకు న్యాయం. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భూములు ఇచ్చిన రైతులకు నష్ట పరిహారంతో పాటు
# అప్రూవ్ లేఅవుట్ ఇంటి స్థలాలు
### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

కొడంగల్, ఫిబ్రవరి 03 (జనం సాక్షి ):-పారిశ్రామిక పార్క్ కు భూములను ఇచ్చేందుకు సమ్మతి ఇచ్చిన రైతులకు నష్ట పరిహారం తో పాటు అప్రూవ్ లేఅవుట్ ప్రకారం ఇంటి స్థలాలను ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో పారిశ్రామిక పార్క్ కోసం అసైన్డ్ భూములకు సంబంధించి దుద్యాల్ మండలం హకీమ్ పేట్ గ్రామ రైతులతో కలెక్టర్ ప్రతీక్ జైన్ చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఫారమ్-సి నోటిఫికేషన్ జారీచేసిన 60 రోజులకు సమ్మతి అవార్డు కోసం జారీ చేయబడిందన్నారు. పేర్కొన్న వ్యవధిలో భూసేకరణలో ఏవైనా అభ్యంతరాలు తదితర అంశాలపై జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశంలో కూలంకుశంగా చర్చించడం జరిగిందని, 218 మంది రైతులకు సంబంధించి హకీం పేట గ్రామంలో మొత్తం 351 ఎకరాల భూమి ఉందని దీనిపై రైతులతో చర్చ నిర్వహించి రైతుల సమ్మతాన్ని పొందినట్లు కలెక్టర్ తెలిపారు. సమ్మతి అవార్డు పొందిన రైతులకు ఒకే దఫాలో చెక్కుల ద్వారా నష్ట పరిహారాన్ని చెల్లించడం



జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రైతులు ఎలాంటి అపోహలకు తావునివ్వకూడదని ఆయన అన్నారు.

ఎకరానికి 20 లక్షలు, 150 గజాల ఇంటి స్థలములో ఇందిరమ్మ ఇల్లు, అర్హతల మేరకు ఇంటికి ఒక ఉద్యోగం కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్ , తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ట్రైనీ ఉమా హారతి , టిజిఐఐసి జోనల్ మేనేజర్ ఓ.వి.టీ. శారద, అసిస్టెంట్ జోనల్ మేనేజర్ అజీమ సుల్తానా, దుద్యాల తహసిల్దార్ కిషన్, హకీంపేట రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 130 ఫిర్యాదులు

**హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 03(జనంసాక్షి):** ప్రజావాణి సందర్భంగా ప్రజల నుండి వచ్చిన విన్నపాల పరిష్కారంలో జాప్యాన్ని సహించేది లేదని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ పాల్గొన్నారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 44 ఫిర్యాదులు రాగా అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 22, ట్యాక్స్, ఎఫ్ఏ విభాగాలకు 4 చొప్పున, ఇంజనీరింగ్ (మెయింటెనెన్స్) 3, శానిటేషన్, వెటర్నరీ, ఎస్టేట్స్, హౌసింగ్ విభాగాలకు రెండు ఫిర్యాదుల చొప్పున రాగా, ల్యాండ్ అక్విజిషన్, అడ్మిన్, యుబిడి విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 86 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి 45, సికింద్రాబాద్ 10, శేరిలింగంపల్లి 20, చార్మినార్ 6, ఎల్బీనగర్ 4, ఖైరతాబాద్ 1 చొప్పున ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్లు శివ కుమార్ నాయుడు, యాదగిరి రావు, గీత రాధిక, అడిషనల్ సిసీపీ గంగాధర్, ప్రదీప్, వాటర్ వర్క్స్ జిఎం సాయి రమణ, హౌసింగ్ ఎస్ ఈ కృష్ణారావు, ఈ ఈ రాజేశ్వర్ రావు, చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ అబ్దుల్ వకీల్, ఎస్టేట్ ఆఫీసర్ ఉమా ప్రకాష్, వాల్యూయేషన్ అధికారి మహేష్ కులకర్ణి, ఓఎస్‌డి అనురాధ, ఏ ఎంసీలు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా నులిపురుగుల
# నివారణ మాత్రలు పంపిణీ చేయాలి





### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03 (జనంసాక్షి):** ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికి ఫిబ్రవరి 10న తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు.సోమవారం జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో అల్బెన్ డజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో చేపట్టాలని అధికారులను ఆదేశించారు.జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో కరపత్రాలు, గోడప్రతులను కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నులి పురుగుల వల్ల పిల్లలలో ఎదుగుదల లోపించడం, మందబుద్ధి, రక్తహీనత, చదువుపై ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలకు వారు లోనవుతారని అన్నారు. దీనిని నివారించేందుకు ప్రభుత్వం ప్రతియేటా రెండు పర్యాయాలు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 10వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని వసతి గృహాలు, విద్యా సంస్థలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, కిశోర బాలబాలికల సంఖ్యకు అనుగుణంగా ప్రతి ఒక్కరికి అల్బెన్ డజోల్ మాత్రలు పంపిణీ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సూచించారు. జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన 8 లక్షల 60 వేల 696 మంది పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయడానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయించేలా అవగాహన కలిగించాలని, గ్రామాలలో టామ్‌టామ్ ద్వారా తెలియ చెప్పాలని, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. అన్ని పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, అంగన్వాడీ కేంద్రాలలో వంద శాతం పిల్లలకు టాబ్లెట్స్ వేసేలా కార్యాచరణ ఉండాలని, ఆరోజు పిల్లలు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నులి పురుగులను నివారించి ఆరోగ్యాన్ని మెరుగుపరచేందుకు ప్రతి సంవత్సరం రెండు విడతలుగా ఫిబ్రవరి, ఆగష్టు మాసాలలో నివారణ దినోత్సవాలను నిర్వహించడం జరుగుతున్నదని, అన్నం తిన్న తరువాత ఒకటి నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం టాబ్లెట్ పొడి చేసి, 2 నుండి 3 సంవత్సరాల పిల్లలకు ఒక టాబ్లెట్ పొడి చేసి 3 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్ర నమిలి మింగే విధంగా వేయాలని సూచించారు. పిల్లలకు మాత్ర వేయగానే తాగేందుకు తగిన త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు.

సంబంధిత శాఖల అధికారులు సమన్వ యంతో అన్ని జాగ్రత్తలు తీసుకొని వంద శాతం ఆల్బండజోల్ మాత్ర లు వేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం నూటికి నూరు శాతం విజయవంతమయ్యేలా వైద్య, విద్యాశాఖతో పాటు ఐసీడీఎస్, సంక్షేమ శాఖల అధికారులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సంగీత, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వేంకటేశ్వర రావు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం

**హయత్ నగర్, ఫిబ్రవరి 2 (జనం సాక్షి) :** హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు స్టేట్ లెవెల్ కోఆర్డినేటింగ్ ఏజెన్సీ (ఎస్యల్ సిఏ) ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం నియంత్రణపై అధ్యాపకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. సురేష్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అధిక శాతం మందిని ప్రధానంగా యువత మాదకద్రవ్యాల బారిన పడి ఆర్థికంగా మానసికంగా మరియు ఆరోగ్యపరంగా నష్టపోయి జీవితాలను కోల్పోతున్నారని అటువంటి వారిని చైతన్య పరిచే బాధ్యత అధ్యాపకులపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమాన్ని అధ్యాపకులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఎల్సిఏ రాష్ట్ర కోఆర్డినేటర్ సుధాకర్ మాట్లాడుతూ దేశంలో రోజు రోజుకీ మాదక ద్రవ్యాల వినియోగం పెరుగుతుందని, ఎక్కువగా యువత వాటి బారిన పడి ఎన్నో జీవితాల ను కోల్పోతున్నారని, అటువంటివారిని అధ్యాపకు లందరూ చైతన్య పరచడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదం చేస్తుందని చెప్పారు. యువతీ, యువకులు, విద్యార్థినీ, విద్యార్థులు వాటి బారిన పడకుండా ఉండడానికి మాదకద్రవ్యాలకు బానిసలైన వారిని గుర్తించి వారిని కాపాడడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదం చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో సైకాలజిస్ట్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ రెడ్డి, ఇందిరా, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి నరసింహ, లైబ్రేరియన్ డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ గీత నాయక్, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ ఈ యాదగిరి రెడ్డి, డాక్టర్ వి. నాగరాజ్ యాదవ్, డాక్టర్ అపర్ణ చతుర్వేది, డాక్టర్ ఎస్ నాగేంద్ర పాల్గొన్నారు.

## షిఫ్ట్‌లా వారీగా మౌంటెడ్ కెమెరా వెహికిల్స్



**ఉప్పల్ ఫిబ్రవరి 3 (జనంసాక్షి):** ఉప్పల్ సర్కిల్ పరిదిలో ప్రవేశపెట్టిన మౌంటెడ్ కెమెరా వాహనాలు షిఫ్టుల వారిగా పని చేస్తాయని డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు తెలిపారు. మొదటి షిఫ్ట్ ఉదయం 6 నుంచి 10 గంటల వరకు, రెండో షిఫ్ట్ ఉదయం పది నుంచి మధ్యాహ్నం రెండు వరకు టౌన్ ప్లానింగ్ డిపార్ట్మెంట్, రాత్రి 8 నుంచి రాత్రి 10 గంటల వరకు శానిటేషన్ టీం స్పెషల్ షిఫ్ట్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ప్రతి పేదకు ప్రభుత్వ పథకాలు అందించడమే
# ప్రభుత్వ లక్ష్యం

### కార్పొరేటర్ హమీద్ పటేల్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 03 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి నిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు సాగుతుందని శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ పేర్కొన్నారు. ఈ మేరకు డివిజన్ పరిధి అంజయ్య నగర్ వార్డ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తు కేంద్రాన్ని ఆయన సోమవారం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమంకోరి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో తెలిపిన విధంగా ఆరు గ్యారెంటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని ఆయన భరోసాను వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టనున్న ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా మరియు రేషన్ కార్డుల పంపిణి వంటి పథకాలను అర్హులైన ప్రతి నిరుపేదకు అందించాలన్నదే ప్రభుత్వ అంతిమ లక్ష్యం అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ఎలాంటి తారతమ్యాలు లేకుండా అర్హుల ఎంపిక జరిగే విధంగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోడం జరుగుతుందన్నారు. ప్రతి అర్హుడైన పేదవాడికి పథకం అందే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ప్రతి కుటుంబానికి ఒక సొంతింటి కళను నెరవేర్చే ప్రణాళికలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో తొలి దశలో సొంత స్థలాలున్న వారికి ప్రాధాన్యమిస్తూ ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా వారి ఇంటివద్దనే ఫోటో తీసి ఆప్ లో పొందుపరుస్తూ ఎవరి ఇల్లు వారే నిర్మించుకునే విధంగా ప్రజాప్రభుత్వం చేయూతనంది ంచడం జరుగుతుందన్నారు. ప్రజాపాలనలో ఇళ్లకోసం దరఖాస్తు చేసుకున్నవారిని గుర్తించి, దరఖాస్తు చేసుకోని వారికోసం దరఖాస్తు చేస్కోడానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడంతోపాటు దరఖాస్తు చేసుకున్నవారు చనిపోతే, వారి కుటుంబ సభ్యులు తిరిగి దరఖాస్తు చేసుకోడానికి అనువుగా ప్రత్యేక ఏర్పాట్లు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, టాక్స్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, సిఓ పద్మ, ఆర్పి రూపా రెడ్డి, రఫియా బేగం, సీనియర్ నాయకులు నరసింహ సాగర్, సంజీవ్, గణపతి, వీరేష్, సావేరా బేగం తదితరులు పాల్గొన్నారు.

## కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి
# ఉప్పల వెంకటేష్ చేస్తున్న సేవలు అభినందనీయం





- నిస్వార్థంతో ప్రజలకు సేవ చేయడమే నాయకుని లక్షణం
- ఉప్పల వెంకటేష్ లాంటి నాయకుడు ఉండడం తలకొండపల్లి మండల ప్రజల అదృష్టం
- 150 ఫీట్ల ఎత్తులో పరమశివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అమోఘం
- ప్రభుత్వ ఆసుపత్రిని ఉప్పల ట్రస్టు ద్వారా 25 లక్షలతో పునర్నిర్మించడం గొప్ప విషయం
- కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**తలకొండపల్లి ఫిబ్రవరి 03(జనంసాక్షి):** ప్రజలకు నిస్వార్థంతో సేవలు చేసిన నాయకుడే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటారని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని శిథిలవస్థకు చేరుకున్న ప్రభుత్వ ఆసుపత్రిని,లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని జైపాల్ యాదవ్ సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.పేద బడుగు బలహీన వర్గాలకు ఉపయోగపడే ఆసుపత్రి శిథిలవస్థకు చేరుకోవడంతో ఉప్పల ట్రస్టు ద్వారా సుమారు 25 లక్షల రూపాయలు సొంతంగా ఆసుపత్రికి 4000 ఎస్ఎఫ్ఐ స్లాబ్ వేయడం,బాత్రూమ్స్,కరెంటు,నల్లాలు,లప్పం పెయింట్స్,కలర్స్ ను వేయించడం ఇక్కడి ప్రాంత ప్రజల అదృష్టమని అన్నారు.అనంతరం లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి చేరుకొని దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే యాదవ్ మాట్లాడుతూ..150 ఫీట్ల ఎత్తులో శివుడి విగ్రహాన్ని నిర్మించడం గొప్ప విషయం అన్నారు.మంచి కార్యక్రమాలు చేయడం ప్రజల మనసులు గెలుచుకోవడం పూర్వజన్మలో చేసుకున్న సుకృతమని, మనం చేసే మంచి పనులు జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోతాయని, పుట్టిన ప్రతి మనిషి మరణించక తప్పదని,బ్రతికున్నప్పుడు చేసే మంచి సేవలు మాత్రమే తరతరాలకు గుర్తుండి పోతాయని జైపాల్ యాదవ్ వెంకటేష్ చేసే మంచి పనులను అభినందించారు.అంతకుముందు మాజీ జెడ్పిటిసి నరసింహ మాట్లాడుతూ ఉప్పల వెంకటేష్ లాంటి గొప్ప నాయకుడు తలకొండపల్లి గ్రామంలో పుట్టడం మా అదృష్టం అన్నారు.కోట్లాది రూపాయల ఖర్చుపెట్టి మా ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా అతని పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని గుర్తు చేశారు.ఈ ప్రాంత అభివృద్ధి కోసం వెంకటేష్ చేసిన సేవల గురించి మాట్లాడుకుంటే రోజులు చాలవని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ, మాజీ సర్పంచులు సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్, పిఏసిఎస్ డైరెక్టర్ శేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, పోతుగంటి మల్లేష్,రాంపూర్ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ శ్రీశైలం, కోర్ర కృష్ణ,పాండు,డాక్టర్ రవి,తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారిణి కృష్ణవేణి సంతాప సభ నిర్వహణ

**అల్వాల్ ఫిబ్రవరి 3(జనం సాక్షి):** మల్కాజిగిరి తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన తెలంగాణ ఉద్యమకారిణి క్రీ. శే. డోలి కృష్ణవేణి సంతాప సభ బొల్లారం ఉద్యమకారుల ఫోరమ్ ఆఫీస్‌లో పుట్నాల కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ క్రీ. శే. కృష్ణవేణి గారు తెలంగాణ ఉద్యమానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఒక మహిళగా ఆమె అల్వాల్‌లో జరిగిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో విశేష పాత్ర పోషించినట్టు కొనియాడారు. ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి వారికి పింఛన్, ఐడీ కార్డులు, ఉద్యమకారుల కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని నేతలు డిమాండ్ చేశారు. క్రిష్ణవేణి కుటుంబానికి సాకారంగా నిలిచిన స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డికి ఉద్యమకారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్నాల కృష్ణ, పట్టొల్ల సురేందర్ రెడ్డి, ఆనంతుల సంతోష్, మంద శోభన్ బాబు, రాపర్తి చంద్రశేఖర్, ముత్యాలు, గోపాల్, డోలి సుధీర్, డోలి సుకుమార్, బాలనర్సింహా, జమ, విలియం తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి దేవాలయంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**యాచారం, ఫిబ్రవరి 3 (జనంసాక్షి) :** శ్రీ శ్యామలా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా యాచారం మండలం నంది వనపర్తి గ్రామంలోని జ్ఞాన సరస్వతి దేవాలయంలో వసంతపంచమిని పురస్కరించుకొని పూజ్య శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ కరకమలముచే 450 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. 10వ తరగతి విద్యార్థులచే శ్రీ మహా సరస్వతి హెూమం నిర్వహించబడింది. చిన్నారుల శ్రేయస్సు కోసం సంకల్ప భవన్ పైన స్వామీజీ కరకమలములచే సంకల్ప ధ్వజావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ సదా వెంకట్ గారు, రాఘవేంద్ర శర్మ, జలంధర్, నిఖిల్, శివ కుమార్,వెంకట్ రెడ్డి, రామనాథం, గణేష్, మాతృమండలి సభ్యులు రుద్రమ్మ, దీపిక తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి రంగాలపై దృష్టి పెట్టాలి

### చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగి రెడ్డి, చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర సమతా వెంకటరెడ్డి



**చేవెళ్ల, ఫిబ్రవరి 03 (జనంసాక్షి) :** యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తూ సమయాన్ని వృథా చేసుకోకుండా స్వయం ఉపాధి రంగాలపై దృష్టి పెట్టాలని చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి ఆగి రెడ్డి, పీ ఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డిలు సూచించారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కేసారం గ్రామానికి చెందిన కాసుల వినయ్ గౌడ్ ప్రశాంత్ లు నూతనంగా ఏర్పాటు చేసిన కాఫీ హౌస్ షవర్మ కేఫ్ ను వారు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంత యువతీ యువకుల్లో సృజనాత్మకతకు కొదువలేదని తెలిపారు. స్వయం ఉపాధి రంగంలో ప్రభుత్వం అందజేస్తున్న ప్రత్యేక పథకాలు, రాయితీ స్కీంలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వినయ్ గౌడ్, ప్రశాంత్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు మధుసూధన్ గుప్తా, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, పాటి దామోదర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, మండల కార్యదర్శి గణపురం తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్‌లో మౌలిక వసతుల కోసం బీజేపీ నాయకుల వినతి

**అల్వాల్ ఫిబ్రవరి 3(జనం సాక్షి):** అల్వాల్ సర్కిల్ బీజేపీ నాయకులు ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి మౌలిక వసతుల అభివృద్ధిపై వినతిపత్రం అందజేశారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను ప్రస్తావించిన వారు, అంతర్గత రోడ్ల పునరుద్ధరణ, విద్యుత్ సౌకర్యాల మెరుగుదలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రత్యేకంగా 135వ డివిజన్ వెంకటాపురం ప్రాంతంలో ఇందిరాగాంధీ విగ్రహం నుండి ఇందిరానగర్ వరకు ఉన్న రోడ్డు దుస్థితి వాహనదారులకు ఇబ్బందిగా మారిందని, ఈ రోడ్డు వెంటనే మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుజాత శ్యామల, రవికిరణ్ అంతోని, మల్లికార్జున గౌడ్, లక్ష్మణ్, అజిత్ సాయి శ్రీనాథ్, జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిథి ఫిబ్రవరి 03 (జనంసాక్షి):** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (62) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత,జిల్లా ప్రణాళిక అధికారి పి.సౌమ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలు విద్య, ఉద్యోగ రంగాలలో నష్టపోతున్నారు

- మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు తుప్పలి ఆనంద్ కుమార్



**కుల్కచర్ల, ఫిబ్రవరి 3 (జనం సాక్షి):** ఏబిసిడి వర్గీకరణ జరగక మాదిగలు విద్య, ఉద్యోగ రంగాలలో నష్టపోతున్నారని మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు తుప్పలి ఆనంద్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ధర్మసనం ఏడుగురు జడ్జిలు ఏబిసిడి వర్గీకరణ చేయాలని ఆదేశాలు జారి చేసిన తెలంగాణ రాష్ట్రంలో ఏబిసిడి వర్గీకరణకు అసెంబ్లీలో తీర్మానం చేయకపోవడం దారుణమన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేసి తీరుతామని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని అన్నారు. ఈ నెల ఫిబ్రవరి 7న హైదరాబాద్ నగరంలో జరిగే లక్ష డప్పులు – వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకుని వికారాబాద్ జిల్లాలోని మాదిగ ఉద్యోగులు ముందుండి మాదిగ బిడ్డలను చైతన్యం చేసి అన్ని గ్రామాల నుండి మనిషికి ఒక డప్పు భుజాన వేసుకుని హైద్రాబాద్ నగరానికి స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## బిజెపితోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యం


### చేవెళ్ల మాజీ శాసనసభ్యులు కేఎస్ రత్నం



**చేవెళ్ల, ఫిబ్రవరి 03 (జనంసాక్షి) :** బిజెపితోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని చేవెళ్ల మాజీ శాసనసభ్యులు కేఎస్ రత్నం పేర్కొన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని మల్కాపూర్ వార్డులో ఎంపీ నిధులు రూ.5లక్షలతో సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో సిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేశారని తెలిపారు.పనులు సకాలంలో నాణ్యతతో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, టీ. ఆంజనేయులు గౌడ్, బిఎస్ఎన్ఎల్ బోర్డు సభ్యులు సామ మాణిక్య రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ దేవుని శర్వ లింగం, వెంకట్ రెడ్డి. చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షులు అనంతరెడ్డి, యువ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, కృష్ణ గౌడ్, అదేట్ల శీను, శంకర చారి, హనుమంత్ ముదిరాజ్, మల్లేష్ గౌడ్, జైపాల్ గౌడ్, శివకుమార్ గౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు రవీందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జాఫర్, యాదిరెడ్డి, గోపాల్ రెడ్డి, శివరాజ్ ,మాణిక్య రెడ్డి, నరేందర్ గౌడ్, కుమార్, మోసిన్, ఉమర్, గండు రవి, ఏఈ ప్రభాకర్ పాల్గొన్నారు.

## పాడి ఆవు మేతమేస్తూ అకస్మాత్తుగా మృతి

- అప్పుచేసి ఆవు తీసుకొచ్చానని రైతు ఆవేదన
- కన్నీరు మున్నీరవుతున్న దంపతులు
- పేద రైతును ఆదుకునేది ఎవరు..



**తలకొండపల్లి ఫిబ్రవరి 03 (జనంసాక్షి):** మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన కాలూరి యాదయ్య పాడి ఆవు సోమవారం తన వ్యవసాయ పొలంలో మేత మేస్తూ ఆరోగ్యంగా ఉన్న పశువు అప్పటికప్పుడే అకస్మాత్తుగా మృతి చెందడంతో దంపతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.రేకాడితే కానీ డొక్కాడని పరిస్థితుల్లో అప్పుచేసి కొనుగోలు చేసిన ఆవు కళ్ళముందే మృతి చెందడంతో వారి రోదనలు పలువురిని కంటతడికి గురిచేస్తున్నాయి.గత 6 నెలల క్రితం బ్రతుకుతెరువు కోసం సుమారు 80 వేల విలువచేసే ఆవును కొనుగోలు చేసినట్లు తెలిపారు.రోజు 15 లీటర్ల చొప్పున పాలిచ్చే పాడి ఆవు మృతి చెందడంతో చేసిన అప్పు ఎలా తీర్చాలని వారు ఆవేదన వ్యక్తంచేశారు.ఎవరైనా దాతలు ఉంటే ఆ పేద కుటుంబాన్ని ఆదుకోవాలని,అదేవిధంగా ప్రభుత్వ పరంగా కూడా సాయం అందించాలని పేద దంపతులు వేడుకుంటున్నారు.



## పట్లోళ్ళ శ్యామ్ రెడ్డికి మెరుగైన వైద్య సేవలు అందజేయాలి

### తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

**తాండూరు ఫిబ్రవరి 3 (జనం సాక్షి) :** పట్లోళ్ళ శ్యామ్ రెడ్డికి మెరుగైన వైద్య సేవలు అందజేయాలని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూర్ పట్టణం సాయిపూర్ కు చెందిన పట్లోళ్ళ శ్యామ్ రెడ్డి హైదరాబాద్ హైటెక్ సిటీ లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతూన్న విషయాన్ని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తెలుసుకొని సోమవారం ఆస్పత్రికి వెళ్లి శ్యామ్ రెడ్డిని పరామర్శించారు. అదే విధంగా వారి ఆరోగ్య పరిస్థితిని అక్కడి వైద్యులతో అడిగి తెలుసుకున్నారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.

# వైభవంగా శ్రీ అలివేలు మంగ సమేత చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం





**చూడముచ్చటగా స్వామి వారి కళ్యాణాన్ని తిలకించిన భక్తులు**

**తలకొండపల్లి ఫిబ్రవరి03(జనంసాక్షి):** తలకొండపల్లి మండల కేంద్రంలో ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని సోమవారం దేవాలయ ప్రాంగణంలో శ్రీ అలివేలు మంగ సమేత చెన్నకేశవ స్వామి కళ్యాణం వేద పండితులు మహేష్ మంత్రోచరణల మధ్యన భాజా భజంత్రీలతో గోవిందు సునీత నవీన్,భాగ్యలక్ష్మి ప్రకాష్ దంపతులచే వైభవోపేతంగా చూడముచ్చటగా జరిపించారు.చెన్నకేశవ స్వామి కళ్యాణానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌లు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలను అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చెన్నకేశవ స్వామి చల్లని చూపు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలందరూ సంతోషంగా ఉండాలని అన్నారు. దైవ సంకల్పంతో ఎంతటి కార్యాలైనా సాధించవచ్చని పేర్కొన్నారు.మనం కష్టపడి సంపాదించిన దాంట్లో కొంతైనా దైవ కార్యక్రమాలకు ఖర్చు చేయాలని సూచించారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కళ్యాణ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్,సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి,పీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్,మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ,మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్,మాజీ సర్పంచ్ లలిత జోతయ్య,మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్,సింగల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ యాదవ్,తుమ్మ నరసింహా, ఆవంచ నరసింహారెడ్డి, బొల్ల యాదగిరి, పోతుగంటి గణేష్, డేవిడ్, పవన్ వాల్మీకి, పురుషోత్తం, పోతుగంటి సురేష్, వెంకటేష్, శ్రీశైలం యాదవ్, సజ్జు పాషా, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌పై ఎస్ఎఫ్ఐ నిరసన

**హయత్‌నగర్, ఫిబ్రవరి 3 (జనం సాక్షి) :** హయత్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట ప్రదర్శన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌లో విద్యారంగానికి తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడాన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా విమర్శించింది. విద్యారంగాన్ని కార్పొరేట్ మయం చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి. శంకర్ ఆరోపించారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం నామమాత్రంగా 0.2% పెరుగుదల మాత్రమే చోటు చేసుకుందని వారు తెలిపారు. గత బడ్జెట్‌లో 12,467.39 కోట్లుగా ఉన్న నిధులు, తాజా బడ్జెట్‌లో కేవలం 12,500 కోట్లకు పెంచడం దారుణమని విమర్శించారు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా పాఠశాల విద్యకు నిధుల కొరత తీవ్రంగా ఉండగా, ప్రభుత్వం కేవలం 500 కోట్ల రూపాయల నిధుల పెంపును మాత్రమే ప్రకటించడం విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తున్నట్లేనన్నారు. పాఠశాల విద్య కోసం కేటాయించిన నిధులు 73,008 కోట్ల నుండి 78,572 కోట్లకు పెరిగాయి కానీ, ఇది విద్యారంగ అభివృద్ధికి ఏమాత్రం సరిపోదని ఆయన తెలిపారు. ఉన్నత విద్యకు సంబంధించి




కూడా కేంద్రం మొండిచేయి చూపిందని ఆరోపించారు. 2025 -26 విద్యా సంవత్సరానికి 47,619.77 కోట్ల నుండి 50,077.95 కోట్లకు కేవలం 5% పెంపు మాత్రమే జరిగిందని పేర్కొన్నారు. విద్యను ప్రైవేటీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ వ్యూహాలను అమలు చేస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు వేణు, ప్రణయ్, మహేష్, ఆశ్రిత, శ్రీలత పాల్గొన్నారు.

# రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులో తీరని అన్యాయం

- డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి
- జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ శ్రేణులు నిరసన



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 3 (జనం సాక్షి):** బడ్జెట్ కేటాయింపులో రాష్ట్రానికి కేంద్రం తీరని అన్యాయం చేసిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర అర్బన్ ఫినాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి విమర్శించారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొంగర కలాన్ లోని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, రోడ్లు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డిలతో కలిసి మాట్లాడుతూ బడ్జెట్ నిధుల కేటాయింపులో రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వివక్ష చూపిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా విస్మరించిందని ప్రధాన ప్రాజెక్టులకు నిధులు కేటాయించలేదని అన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఇంతమంది ఎంపీలు ఉండికూడా రాష్ట్రానికి ఏమి సాధించలేకపోయారని దుయ్యబట్టారు. రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం చెబుతున్న వివక్షతపై మనమంతా కలిసి పోరాడాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజ్ కుమార్, సీనియర్ నాయకులు ఈసి శేఖర్ గౌడ్, దేప భాస్కర్ రెడ్డి, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, పారిజాత నర్సింహా రెడ్డి, రామ్మోహన్ గౌడ్, కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి



**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె . రామస్వామి**

**చేవెళ్ల, ఫిబ్రవరి 03 (జనంసాక్షి) :** యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె రామస్వామి అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దేవుని ఎర్రవల్లి గ్రామంలో మంగలి నరేష్ నూతంగా ఏర్పాటు చేసిన హెయిర్ సెలూన్ ను సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. రామస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువత స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు. ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధి ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని తెలిపారు. అనంతరం నరేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి ఎం. సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ చౌరీలు, వినోద తదితరులు పాల్గొన్నారు.



# పల్లె దావఖానాలతో ప్రజల చెంతకే వైద్యం

**వెల్జాల్ పల్లె దావఖానాలో పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్**

**మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్**

**తలకొండపల్లి ఫిబ్రవరి 03(జనంసాక్షి):** ప్రజలకు దూర భారాన్ని తగ్గించి ప్రజల చెంతకే వైద్య సేవలు అందించేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం పల్లె దావకానాలను ఏర్పాటు చేసిందని తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో గత ప్రభుత్వంలో మంజూరైన పల్లె దావఖానాకు సోమవారం హెడ్ నర్స్,గా పదవి బాధ్యతలు చేపట్టిన సంధ్య,ను సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శరత్ కుమార్,మాజీ ఎంపీటీసీ అంబాజి,మాజీ ఉప సర్పంచ్ అజిజ్,రిపోర్టర్ విష్ణువర్ధన్ యాదవ్,ఆరిఫ్,హెల్త్ అసిస్టెంట్ మల్లయ్య,సిబ్బంది సువర్ణ, సుజాత, కవిత, సరస్వతి, మాధవి, శారద, జయ్యమ్మ పాల్గొన్నారు.



# నోట్ బుక్‌ల పంపిణీ

**మల్కాజిగిరి,ఫిబ్రవరి 3 (జనంసాక్షి) :** వసంత పంచమిని పురస్కరించుకొని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని సంతోష్ నగర్ లో గల అంబా భవాని ఆలయంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం పేద విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల రాము యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు కిట్టు, నాగ భూషణం, నర్సింగ్ రావు, వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

**లయన్స్ క్లబ్ అధ్యక్షులు సామ భీంరెడ్డి**



**తుర్కయంజాల్ ఫిబ్రవరి 3 (జనంసాక్షి) :** మున్సిపాలిటీ రాగన్నగూడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఆర్ నగర్ కాలనీవాసులకు దుప్పట్ల, టిఫిన్ బాక్సులు, బకెట్లు రాగన్నగూడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సామ భీంరెడ్డి సాజన్యంతో బొక్క భూపాల్ రెడ్డి సహకారంతో సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామ భీంరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు ఎల్లవేళలా లయన్స్ క్లబ్ సేవలను అందజేస్తుందని అన్నారు. ముందు ముందు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ రేవెల్లె హరిత యాదగిరి గోదాసు భద్రయ్య, పూజారి నందీశ్వర్ పాల్గొన్నారు.

# బొంరాస్ పేట మండలంలో 11 ఎంపీటీసీ స్థానాలు ఖరారు

### తుది జాబితా వెల్లడించిన అధికారులు




**బొంరాస్ పేట, ఫిబ్రవరి 3 (జనం సాక్షి):** మండల పరిధిలో 11 ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేస్తూ సోమ వారం అధికారులు తుది జాబితాను విడుదల చేశారు. 11 ఎంపీటీసీ స్థానాలను పరిశీలించగా 1.బొంరాస్‌పేట ఎంపీటీసీ స్థానం పరిధిలో బొంరాస్ పేట గ్రామం, 2.ఏర్పుమళ్ళ ఎంపీటీసీ స్థానం పరిధిలో ఏర్పుమళ్ళ, కాకర్లగండి తండా, నాందార్ పూర్ గ్రామాలు, 3.రేగడ మైల్వార్ ఎంపీటీసీ స్థానం పరిధిలో రేగడిమైల్వార్, మూడుమామిళ్ల తండా, బాపన్ చెరువు తండా గ్రామాలు, 4.కొత్తూరు ఎంపీటీసీ స్థానం పరిధిలో కొత్తూరు, మహంతిపూర్, ఎనిమిదితండా గ్రామాలు, 5.ఎన్కేపల్లి ఎంపీటీసీ స్థానానికి ఎన్కేపల్లి, వడిచర్ల, వైఎనిమిది తాండ గ్రామాలు, 6. సాలిండాపూర్ ఎంపీటీసీ స్థానం పరిధిలో సాలిండాపూర్, దుప్చర్ల, సూర్యనాయక్ తండ, కుబ్యానాయక్ తాండ, టేకులగడ్డ తండా, జానకంపల్లి గ్రామాలు, 7.బురాన్ పూర్ ఎంపీటీసీ స్థానం పరిధిలో బురాన్‌పూర్, మదనపల్లి, మదనపల్లి తండా, గట్టేగానితాండ గ్రామా లు, 8. చౌదర్పల్లి ఎంపీటీసీ స్థానం పరిధిలో చౌదర్పల్లి, లింగంపల్లి గ్రామాలు, 9.మెట్లకుంట ఎంపీటీసీ స్థానం పరిధిలో మెట్లకుంట, బుర్రితండా, లోతుకుంట తండా గ్రామాలు, 10.బాపల్లి తండా ఎంపీటీసీ స్థానం పరిధిలో బాపల్లితండా, మేడిచెట్టు తండా గ్రామాలు, 11.తుంకీమెట్ల ఎంపీటీసీ స్థానం పరిధిలో తుంకిమెట్ల బొట్లవానితాండ, నాగిరెడ్డిపల్లి గ్రామాలు ఉన్నాయి. 11 ఎంపీటీసీ స్థానాల్లో 2011 జనాభా లెక్కల ప్రకారం జనాభాకు సంబంధించిన మ్యాప్‌ను అధికారులు విడుదల చేశారు. సాలిండాపూర్ 3,809, బొంరాస్ పేట 3,796, కొత్తూరు 3,846, ఎన్కేపల్లి 3,509, రేగడిమైల్వార్ 3,409, ఏర్పుమళ్ళ 3,426, చౌదర్పల్లి 2,759, తుంకీమెట్ల 3,471, బాపల్లి తాండ 1,698, మెట్లకుంట 3,525, బురాన్ పూర్ 3,507 జనాభా ఉంది.

# కృష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు





- **కృష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మేనేజింగ్ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్**

**తాండూరు ఫిబ్రవరి 3 (జనంసాక్షి) :** వసంత పంచమిని పురస్కరించుకొని తాండూరు పట్టణం వినాయక చౌక్ సమీపంలోలోని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్‌లో వసంత పంచమిని జరుపుకున్నారు. సోమవారం వసంత పంచమి సందర్భంగా కృష్ణవీ కాన్సెప్ట్ స్కూల్‌లో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అదే విధంగా పాఠశాలలో చిన్నారుల వేషధారణ పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాల ప్రధానో పాధ్యాయులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ జ్ఞానం, సంగీతం, కళ మరియు విజ్ఞాన శాస్త్రం యొక్క దేవత సరస్వతి మాతా అన్నారు.సరస్వతి దేవత గౌరవించే పవిత్ర కర్మ, అక్షర్ సిద్ధాంతమన్నారు. వసంతకాలంలో హిందూ క్యాలెండర్ లో చంద్ర గ్రహణం యొక్క ఐదవ రోజున జరుపుకునే సరస్వతి దేవత యొక్క ప్రాముఖ్యతను వసంత పంచమి సూచిస్తుందన్నారు.వసంత పంచమి సూచించే జ్ఞానం, అభ్యాసం మరియు సృజనాత్మకత యొక్క విలువలను మనం ఎంతో ఆదరిస్తూనే ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాల డైరెక్టర్లు సతీష్, వెంకట్ రామ్, మల్లేశం తోపాటు పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ

### నగర మేయర్ గద్వాల విజయలక్ష్మీ



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 03 (జనంసాక్షి) :** గ్రేటర్ తోపాటు శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని, రానున్న రోజుల్లో ప్రపంచ పటంపై హైదరాబాద్ ప్రత్యేకతను చాటేందుకు సర్వశక్తులు ఒడ్డుతామని హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం హఫీజ్పేట్ డివిజన్ పరిధి పలు కాలనీలలో సోమవారం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి తదితరులతో కలిసి ఆమె విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... హైదరాబాద్ మహానగరంలో దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టిని సారించినట్లు తెలియజేశారు. నగరంలోని పలు వార్డులో పర్యటిస్తూ స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకొని అక్కడిక్కడే పరిష్కారం అయ్యేలా సంబంధిత ఉన్నతాది కారులతో చర్చించి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే శేరిలింగంపల్లి జోనల్ పరిధిలోని ఆయా విభాగాల ఉన్నతాధికారులతో పాటు హఫీజ్పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్‌తో కలిసి వివిధ ప్రాంతాలలో పర్యటించడం జరిగింద ని, శానిటేషన్, స్టార్మ్ వాటర్ డ్రైనేజీ, కాలనీలలో దీర్ఘకాలిక నెలకొన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకోవడం జరిగింద న్నారు. సమస్యల ప్రాధాన్యతను గుర్తించి అదే వరుసలో అవసరమైన మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పరిష్కారం కోసం స్పష్టమైన ఆదేశాలను జారీ చేయడం జరుగుతుందన్నారు. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసికి ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటిక ప్పుడు నిధులు మంజూరు చేస్తున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలలో తిష్టవేసిన దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంకోసం నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. హఫీజ్పేట్ డివిజన్ పరిధిలో ప్రధాన సమస్యల్లో భాగమైన శానిటేషన్, కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకున్నట్లు మేయర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. అనంతరం ఆర్టీసీ కాలనీలో శానిటేషన్, కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకోవాల ని, రోడ్డు వెడల్పు, స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ, పార్కు అభివృద్ధికి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆమె ఆదేశించారు. నలగండ్ల చెరువులో సి అండ్ డి వేస్ట్ తొలగింపుకు చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. చెరువు అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలో భాగంగా సిఎస్ ఆర్ పద్ధతిలో కార్యక్రమాలను చేపడుతున్న తరుణంలో రాంకీ పరిశ్రమ వ్యర్థాలను సేకరించడం లేదని అందిన ఫిర్యాదు మేరకు తక్షణమే రాంకీ ప్రతినిధులతో మాట్లాడి వ్యర్థాల తొలగింపుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మేయర్ వెంట సిఈ భాస్కర్ రెడ్డి, జోనల్ ఎస్ఈ శంకర్ నాయక్, డిసి ముకుంద రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పెద్ద షాపూర్ గ్రామాన్ని ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించాలి

### కలెక్టర్ నారాయణరెడ్డికి ప్రజావాణిలో వినతి పత్రం అందించిన కె.వి పిఎస్ దళిత సంఘాల ఐక్యవేదిక

**శంషాబాద్, ఫిబ్రవరి 3 (జనంసాక్షి) :** కెవిపిఎస్ దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి కార్యక్రమంలో పెద్ద షాపూర్ గ్రామాన్ని ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించాలని కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న పంచాయతీరాజ్ చట్టం ఏర్పడి 60 సంవత్సరాలు కావస్తున్నా పెద్ద షాపూర్ దళిత వర్గాలకు అవకాశం కల్పించలేదు. అలాగే శంషాబాద్ మండలంలో జెడ్పిటిసి గాని ఎంపిటిసి గాని గ్రామంలో సర్పంచ్ గాని ఇప్పటివరకు రిజర్వేషన్ కల్పించలేదు కావున గ్రామంలోని ఎస్సీ ఎస్టీలకు రాజ్యాంగబద్ధంగా చట్టబద్ధంగా రావలసిన రిజర్వేషన్ అమలు చేయాలని కలెక్టర్‌ని కోరారు. విషయాన్ని పంచాయతీరాజ్ శాఖ అధికారులకు తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో కులవ్యక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు ఎర్ర వెంకటేష్, మాజీవార్డ్ సభ్యులు రాజు, యువజన నాయకులు నిఖిల్ కుమార్, ప్రశాంత్ కుమార్, రాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల విహారయాత్ర




**కొడంగల్ ,ఫిబ్రవరి 03( జనం సాక్షి) :** కొడంగల్ నియోజవర్గం కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి నీ విద్యార్థులు బిఎ, బికం, బీఎస్సీ ప్రథమ, ద్వితీయ తృతీయ సంవత్సరం విద్యార్థులు 45 మంది విహారయాత్ర తెలుగు సాహిత్య పరిషత్ కదలిక వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వలె ఈ సంవత్సరం కూడా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాల యం, సురేంద్రపురి, మరియు స్వర్ణగిరి తదితర ప్రదేశాలు సందర్శించుకోవడం జరిగిందని కళాశాలకు చెందిన తెలుగు అధ్యాపకులు బి .మోహన్ బి. నర్సింములు, సి.స్వప్న విద్యార్థిని విద్యార్థులతో కలిసి వెళ్లడం జరిగిందని తెలిపారు.

# పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ

### ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి



**బొంరాస్ పేట, ఫిబ్రవరి 3 (జనం సాక్షి):** మండల పరిధిలోని బురాన్ పూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో రూ. 61 లక్షల వ్యయంతో మంజూరైన నాలుగు అదనపు తరగతి గదుల నిర్మాణానికి సోమవారం వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ప్రత్యేకంగా నిధులు కేటాయించి మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలను మరింత అభివృద్ధి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు జయకృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు గౌడ్, నాయకులు రామచంద్ర రెడ్డి, నరసింహనాయుడు, నర్సింలు, కిష్టప్ప,దేశ్యా నాయక్, భీమయ్య గౌడ్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రేగడిమైల్వార్ గ్రామంలో అనుబంధం-2 ముసాయిదా ఓటరు జాబితా విడుదల

**బొంరాస్ పేట, ఫిబ్రవరి 3(జనంసాక్షి):** మండల పరిధిలోని రేగడిమైల్వార్ గ్రామపంచాయతీ కార్యాలయావరణంలో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఓటరు ముసాయిదా జాబితా అనుబంధం-2 సోమవారం పంచాయతీ కార్యదర్శి నాగరాజు విడుదల చేశారు.

# కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపిస్తుంది

**కొలను హన్మంత్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 3 (జనం సాక్షి) :** కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి బడ్జెట్ కేటాయించడంలో వివక్ష చూపిస్తుందని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలను హనుమంత రెడ్డి అన్నారు. సోమవారం టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమంత రెడ్డి మాట్లాడుతు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణపై వివక్ష స్పష్టంగా కనిపిస్తుందని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ వల్ల సామాన్యులకు లాంటి లబ్ధి చేకూరాదన్నారు. రాష్ట్రం ప్రభుత్వం అడిగిన నిధులు కేటాయించడం లో కేంద్రం అలసత్వం వహిస్తుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం నుండి 8మంది బిజెపి ఎంపీలు ఉన్నప్పటికీ కేంద్రం నుండి నిధులు తేవడంలో విఫలమయ్యారన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్



అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మీ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సదానందం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ యువజన నాయకులు బొంగునూరి కిశోర్ రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, జీహెచ్ఎంసీ డివిజన్ల అధ్యక్షులు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శిగా షేక్ రఫియా బేగం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు కడియాల ఇందిరా, నియోజకవర్గ సీనియర్ నాయకులు, సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాంపల్లి లో లక్ష గొంతులు వేల డప్పుల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**కీసర, ఫిబ్రవరి 03(జనం సాక్షి):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆద్వర్యంలో నిర్వహించే లక్ష గొంతులు వేల డప్పుల కార్యక్రమ వాల్ పోస్టర్ ను నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి లో మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ప్రణయ్ మాది ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాంపల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బందెల పరమేష్ మాదిగ , ఉపాధ్యక్షులుగా మీసాల భాస్కర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి మంచాల నర్సింగరావు మాదిగ, కార్యదర్శి పొడవల్ల రవి మాదిగ, కార్యవర్గ సభ్యులు మంచాల మహేందర్ మాదిగ, పోడవళ్ళ బిక్షపతి ఈశ్వర్, బందెల వెంకటేష్ , బాబు , కీసర మండలం ఇన్చార్జి బుడిగే జగన్ మాదిగ, సీనియర్ నాయకులు మంచాల రాములు, నల్లోల యాదగిరి, మీసాల మల్లేష్ ,నల్లోల కుమార్ , గంగి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# లక్ష డప్పులు వెయ్యి గొంతుల సభను జయప్రదం చేస్తాం

**నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులు కోస్గి మొగులయ్య**

**చౌడపూర్, జనవరి03( జనం సాక్షి):** మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో రాష్ట్ర దళిత సంఘాల నాయకులు వెంకట్,ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షుడు మొగుళ్ళపల్లి మొగులయ్య,మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు పరిగి అశోక్ మండల ప్రధాన కార్యదర్శి కుమార్ ఆధ్వర్యంలో మందిపాల్ గ్రామ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడిగా కోస్గి మొగులయ్యను, ఉపాధ్యక్షుడిగా భవాని కుమార్ ను,ప్రధాన కార్యదర్శిగా పుట్టపాటి నరసింహులును కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్నా మందిపాల్ ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడు మొగులయ్య మాట్లాడుతూ లక్ష డప్పులు వెయ్యి గొంతుకల సభను భారీ ఎత్తున చౌడాపూర్ మండల కేంద్రం నుంచి తరలివెళ్లి విజయవంతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులు పండుగ నరసింహులు, మల్కాపూర్ తిరుపతయ్య,కొత్తపల్లి వెంకటయ్య, చాకల్ పల్లి మాసయ్య, శ్రీనివాస్,మొగుళ్ళపల్లి వెంకటేష్, లింగంపల్లి జగదీష్, చౌడాపూర్ ప్రభు,భరత్,వీరాపూర్ మల్కయ్య, మందిపాల్ అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు శివకుమార్,శ్రీనివాస్,రాజు,వివిధ గ్రామాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.







## పేద విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో

# ముందంజలో సెరినిటీ పాఠశాల



- నాయకులు హరివర్దన్ రెడ్డి, జంగయ్య యాదవ్, చంద్రారెడ్డిలు
- సరెనిటి పాఠశాలలో ముగిసిన సంబరం 2025 వేడుకలు

**కీసర , ఫిబ్రవరి 02(జనం సాక్షి):** పేద విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో నాగారం సెరినిటీ పాఠశాల ముందంజలో ఉందని, భావితరాలకు బంగారు భవిష్యత్తును ఇచ్చేందుకు సెరినిటీ మోడల్ హై స్కూల్ తనదైన పాత్రను మరువలేమని డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అన్నారు. సేరెనిటి పాఠశాల వార్షికోత్సవ సంబరాల్లో బాగంగా 2వ రోజున శనివారం నిర్వహించి న వర్షకోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని సేరెనిటి పాఠశాల తమదైన గుర్తింపు తెచ్చుకున్నదని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఫీజులు లేకుండా ఉచితముగా విద్యను అందించడంలో సెరినిటీ స్కూల్ చేస్తున్న కృషిని అభినందించారు. రానున్న రోజుల్లో సెరినిటీ మోడల్ హై స్కూల్ ఇంకా ముందుకు సాగాలి అన్నారు. నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీలో సెరినిటీ పాఠశాల నాణ్యమైన విద్యను అందించడంలో కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ముందుకు నడుస్తుం దని అన్నారు. ఈ సందర్భంలో ఇంటర్మీడియట్ కాలేజీకి ప్రభుత్వం అనుమతిని ఇప్పించాలని నోముల జంగి రెడ్డి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి తోటకూర వజ్రేష్ యాదవ్ లను కోరగా అందుకు స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చే ఇంటర్మీడియట్ కాలేజీని అనుమతించడానికి తమ వంతు సాయ శక్తుల కృషి చేస్తామని తోటకూర జంగయ్య యాదవ్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి లు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందని జవహర్ నగర్ లో 240 కోట్ల రూపాయలతో మరో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని జంగయ్య యాదవ్ వెల్లడించారు. విద్య వైద్యం పేదలకు అందించేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తుందని సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, వజ్రెష్ యాదవ్ లు వెల్లడించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నెలకొల్పడానికి ప్రణాళికలు చేస్తున్నారని అని అన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఎంతో ఆకట్టుకున్నాయి. వందలాది మంది విద్యార్థుల తల్లిదండ్రు లు ఓపికతో 6 గంటలు నుండి రాత్రి 10 గంటల వరకు విద్యార్థుల ప్రదర్శనలు తిలకించారు. ఆటలు పాటలు విద్యార్థుల తల్లిదండ్రులను ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం సెరినిటీ మోడల్ హై స్కూల్ వర్షకోత్సవానికి హాజరైన సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, తోటకూర జంగయ్య యాదవ్, కౌకుట్ల చంద్ర రెడ్డి, మల్లేష్ యాదవ్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లకు నోముల జంగి రెడ్డి లు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మాజీ జెడ్పీటీసీ ముప్పు రాంరెడ్డి, నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, నాగారం మాజీ కౌన్సిలర్ లు మాదిరెడ్డి వెంకట్ రెడ్డి అనంతరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సెరినిటీ పాఠశాల కరస్పాండెంట్ నోముల జంగి రెడ్డి, సెక్రటరీ వసంత రెడ్డి, అడ్మినిస్ట్రేటె ఆఫీసర్ సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అధ్యాపకుల బృందం పాల్గొన్నారు.








## డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను కలిసిన నర్మద కిష్టప్ప

**కొడంగల్, ఫిబ్రవరి 03 (జనం సాక్షి):** బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను హైదరాబాద్ లో తన నివాసంలో కొడంగల్ నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు నర్మద కిష్టప్ప బిఆర్ఎస్ పార్టీలో చేరిన తర్వాత మొదటిసారి ప్రవీణ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూవుల బొకె అందజేసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు ఆమె తెలిపారు.ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాజకీయ విషయాలపై చర్చించి పట్నం నరేందర్ రెడ్డి నాయకత్వంలో పని చేస్తూ రాబోయే స్థానికసంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తాచాటాలని పేర్కొన్నట్లు తెలియజేశారు.

## అల్ట్రాక్యాబ్ లిమిటెడ్ రైట్స్ ఇష్యూ ప్రారంభం

**ఖైరతాబాద్, ఫిబ్రవరి 03 (జనం సాక్షి) :** ప్రముఖ ఎలక్ట్రిక్ వైర్లు, కేబుల్ తయారీ, ఎగుమతిదారు అయిన అల్ట్రాక్యాబ్ ఇండియా లిమిటెడ్ యొక్క రూ.4981 లక్షల రైట్ ఇష్యూ సబ్స్క్రిప్షన్ ను ప్రా రంభించినట్లు అల్ట్రాక్యాబ్ ఇండియా లిమిటెడ్ ఎండీ, చైర్మన్ నితేష్ వాఘాసియా సోమవారం నగ రంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నా రు. ఆయన మాట్లాడుతూ ఒక్కో షేరు ధర రూ. 14.5గా ఉన్న ఈ కంపెనీ రైట్ ఇష్యూ ఈనెల 11న ముగియనుందని పేర్కొన్నారు. ఆన్-మార్కెట్ హ క్కుల ఉపసంహారణకు చివరి తేదీ ఈనెల 5 వరకు ఉందన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



**బొంరాస్ పేట్, ఫిబ్రవరి 3(జనం సాక్షి):** మండల కేంద్రంలోని రెయిన్ బో పాఠశాలలో, దుద్యాల మండల కేంద్రంలోని నేతాజీ విద్యానికేతన్ పాఠశాలలో, పలు పాఠశాలలలో వసంత పంచమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. సరస్వతీ దేవి ఫోటోకు పూలమాలలు వేసి,ప్రత్యేక పూజలు చేశారు.చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి రాఘవేందర్ యాదవ్ మాట్లాడుతూ, విద్యతోనే ప్రగతి సాధ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘు, అన్వర్, పార్వతి, స్వరూప కవిత, శ్వేత, పద్మ, జయశ్రీ, యాదమ్మ, నవనీత, శ్రీవాణి, అపర్ణ, శ్రీలత, సన, అర్చన, అనూష, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్**

**శామీర్ పేట్ :** సీఎం స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ మూడు చింతలపల్లి మండలంకు కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందని మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింలు యాదవ్ అన్నారు. సోమవారం ఉద్దమర్రి గ్రామం లో పది లక్షల నిధులతో సీసీ రోడ్లు, స్మశాన వాటిక కు మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సహకారంతో మండలానికి కోటి రూపాయలు నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## దుద్యాల మండలంలో ఎంపీటీసీ స్థానాలు ఎనిమిదికి పెంచాలి

- సూపరింటెండెంట్ శ్రీనివాస్ కు బిఆర్ఎస్ వినతి



**బొంరాస్ పేట, ఫిబ్రవరి 3 (జనం సాక్షి):** దుద్యాల మండలంలో ఏడు ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే.సోమవారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చాంద్ పాషా ఆధ్వర్యంలో ఎంపీటీసీ స్థానాలను ఎనిమిది కి పెంచి, కొన్ని గ్రామాలకు దూరంగా ఉన్నటువంటి తండాలను, గ్రామాలను కలుపుతూ ప్రజల సమ్మతి లేకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారు. కాబట్టి ఎంపిటిసి స్థానాలను ఎనిమిదికి పెంచాలని సూపరింటెండెంట్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు.ప్రస్తుత 7 ఎంపీటీసీ స్థానాలను ఎనిమిదికి అనగా 1. దుద్యాల-1,2. హకీంపేట్,3. పోలేపల్లి,4. లగచర్ల ఎంపీటీసీ స్థానాన్ని లగచర్ల, ఈర్లపల్లి,సంత్రకుంట, రోటిబండతండా గ్రామాలను,5. గౌరారం ఎంపీటీసీ స్థానానికి గౌరారం, సాగరం తండా, హంసన్పల్లి ,ఎక్కచెరువు తండాలను,6.చిల్ముల్ మైలారం ఎంపీటీసీ స్థానంలో చిల్ముల్ మైలారం,నాజ్ ఖాన్ పల్లి, చెట్టుపల్లి తండా,సత్తార్ కుంట తండాలను,7. దుద్యాల-2 ఎంపీటీసీ స్థానంలో దుద్యాల, అల్లిఖాన్పల్లి గ్రామాలను,8. కుదురుమళ్ళ ఎంపీటీసీ స్థానంలో కుదురుమళ్ళ, సంగాయిపల్లి, ఆలేడు గ్రామాలను చేర్చాలని వినతి పత్రంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మడిగే శ్రీనివాస్, నరేష్ గౌడ్, బసప్ప తదితరులు పాల్గొన్నారు.

## సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన ఉయ్‌వర్క్ ఇండియా

**ఖైరతాబాద్, ఫిబ్రవరి 03 (జనం సాక్షి) :** భారత దేశపు దిగ్గజ ప్రీమియం ఫ్లెక్సిబుల్ వర్క్‌స్పేస్ ఆప రేటర్లలో ఒకటైన ఉయ్‌వర్క్ ఇండియా మేనేజ్‌మెం ట్ లిమిటెడ్ తమ ఐపీవోకి సంబంధించి ముసాయి దా ప్రాస్పెక్టస్‌ను(డీఆర్‌హెచ్‌పీ) మార్కెట్ల నియం త్రణ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాకి(సెబీ) సమర్పించిందని ఉయ్‌వర్క్ ఇం డియా ప్రతినిధులు సోమవారం నగరంలో విడుద ల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వారు మాట్లా డుతూ దీని ప్రకారం ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్‌లో (ఐపీవో) భాగంగా 4,37,53,952 వరకు ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్(ఓఎఫ్ఎస్) విధానంలో విక్ర యనించనుందని తెలిపారు. ఇందులో ప్రమోటర్ సెల్లింగ్ షేర్‌హోల్డర్ అయిన ఎంబసీ బిల్డ్‌కాన్ ఎ ల్ఎల్‌పీ 3,34,58,659 వరకు షేర్లను, ఇన్వెస్టర్ సె ల్లింగ్ షేర్‌హోల్డరయిన 1 ఏరియల్ వే టెనెంట్ లి మిటెడ్ 1,02,95,293 వరకు షేర్లను ఓఎఫ్ఎస్ కింద విక్రయించ నున్నాయని తెలిపారు. ఈ నిధు లేవీ కంపెనీకి చిన్న, మధ్య, భారీ స్థాయి సంస్థలు, స్టార్టప్‌లు, వ్యక్తులు తదితర విస్తృత శ్రేణి కస్టమర్ల కు కంపెనీ సరళతరమైన, అత్యంత నాణ్యమైన వర్క్‌స్పేస్‌లను కంపెనీ అందిస్తోందన్నారు. కంపెనీ క్లయింట్లలో దేశ విదేశ దిగ్గజ సంస్థలతో పాటు ఫార్చ్యూన్ 500 కంపెనీలు కూడా ఉన్నాయన్నారు. గత మూడు ఆర్థిక సం.లుగా మొత్తం ఆదాయం పరంగా అతి పెద్ద ఆపరేటరుగా కార్యకలాపాలు సాగిస్తోందన్నారు.

ఈ ఇష్యూకి జేఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, ఐసీఐసీఐ సెక్యూరిటీస్ లిమిటెడ్, జెఫ్రీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, కోటక్ మహీంద్రా క్యా పిటల్ కంపెనీ లిమిటెడ్, 360 వన్ డబ్ల్యూఏఎం లిమిటెడ్ సంస్థలు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు.

## శ్రీ సాయి మేధలో వైభవంగా అక్షరభ్యాస మహోత్సవం





- జ్ఞానం, వాక్కు, విద్య మొదలైన శక్తులే సరస్వతీ మాత
- 100 మందికి పైగా చిన్నారుల చదువుకు శ్రీకారం
- శ్రీ సాయి మేధ పాఠశాల కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి

**తాండూరు ఫిబ్రవరి 3(జనంసాక్షి) :** వసంత పంచమిని పురస్కరించు కొని తాండూర్ పట్టణం శివాజీచౌక్‌లోని శ్రీ సాయి మేధ విద్యాలయం లో సోమవారం అక్షరాభ్యాస మహోత్సవం వైభవంగా జరిగింది. బాసర సరస్వతీ ఆలయం నుంచి తీసుకువచ్చిన కుంకుమతో పూజారి మంత్రోచ్ఛనాలతో కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆటపాటలు, సరస్వతీ మాత అలంకరణ, వేషాధారణ అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జ్ఞానం, వాక్కు, విద్య మొదలైన శక్తులే సరస్వతీ మాత అన్నారు. ఆంగ్ల మాద్యమంలో విద్యాబోధన జరిపినప్పటికీ దేశ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. భావితరాల వారికి చక్కటి భవిష్యత్తును అందిం చేందుకు ఉచితంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు.100 మందికి పైగా చిన్నారుల చదువుకు శ్రీకారం చుట్టడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సజిత, వైస్ ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సన్ ఫీస్ట్ తాజా బిస్కెట్ బ్రాండ్ 'వావ్జర్స్' విడుదల

**ఖైరతాబాద్, ఫిబ్రవరి 03 (జనం సాక్షి) :** బిస్కెట్ల విభాగంలో వినియోగ దారులకు విభిన్నమైన ఇంద్రి య అనుభవాలను తీసుకు రావడానికి ప్రసిద్ధి చెం దిన ఐటిసి సన్‌ఫీస్ట్, దాని తాజా ఆవిష్కరణ- సన్ ఫీస్ట్ వావ్జర్స్ ను విడుదల చేసిందని ఐటిసి లిమిటె డ్‌లోని బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్ సీఈఓ అలీ హారి స్ షేర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్రంచీనెస్,ఆ హ్లాదకరమైన రుచుల అసమానమైన మిశ్రమంతో క్రాకర్ విభాగాన్ని పునర్ నిర్వచించడానికి రూపొం దించ బడిన సన్‌ఫీస్ట్ వావ్జర్స్ స్నాక్ టైమ్‌ను పున ర్ నిర్వచించడానికి, రుచికరమైన క్రాకర్ విభాగాని కి తీపి, ఆహ్లాదకరమైన మలుపును తీసుకురావ డానికి సిద్ధమైందని అన్నారు.ఇది అసాధార ణమై న క్రిస్పీనెస్, ఆహ్లాదకరమైన ఆకృతిని అంది స్తుంద ని అన్నారు. సాంప్రదాయ రుచులకు భిన్నంగా సన్ ఫీస్ట్ వావ్జర్స్ రెండు రుచికరమైన వేరియం ట్‌లను పరిచయం చేసిందన్నారు. అవి చీజ్ క్రీం ఎన్‌రోబ్డ్ క్రాకర్, లెమన్ క్రీం ఎన్‌రోబ్డ్ క్రాకర్, ఈ వైవి ధ్యమైన రుచులు, అదనపు ఆనందం కోసం చక్కెర చిలక రించడం, 14 క్రిస్పీ లేయర్‌లతో కలిపి, నిజంగా బ హుళ రుచుల అనుభవాన్ని అందిస్తాయని అన్నా రు.ఇది తమ కుటుంబాలకు ఆహ్లాదకరమైన విం దులు కోరుకునే గృహిణులు, ప్రయాణంలో ఆనం దాల కోసం చూస్తున్న యువకులకు ఆకర్షణీ యం గా ఉంటుందన్నారు. ఈ విడుదలకు అనుబం ధం గా బ్రాండ్ విప్లవాత్మక చిరుతిండి యొక్క సా రాం శాన్ని సంగ్రహించే ఉత్తేజకరమైన కొత్త ప్రకటన ప్ర చారాన్ని కూడా ప్రారంభించిందని అన్నారు.'ఇస్కే హర్ బైట్ మే హై వావ్' అనే ట్యాగ్‌లైన్‌తో ఈ టివి సి ఓగిల్వీ ద్వారా నేపథ్యీకరించ బడిందన్నారు. తాజా ఆవిష్కరణపై ఓగిల్వీ సౌత్ చీఫ్ క్రియే టివ్ ఆఫీసర్ పునీత్ కపూర్ మాట్లాడుతూ.. 'సన్ ఫీస్ట్ వావ్జర్స్ కేవలం స్నాక్ కంటే ఎక్కువ అన్నారు. ఇది ప్రీమియం క్రంచ్‌ను ఆకర్షణీయమైన, పసందైన రు చులతో కలిపే ఇంద్రియ అనుభవం అన్నారు. ఈ ఆవిష్కరణతో తాము క్రాకర్ విభాగంలో కొత్త ప్ర మాణాలను ఏర్పాటు చేస్తున్నామని న్నారు. అభి వృద్ధి చెందుతున్న వినియోగదారుల ప్రాధా న్యతల ను తీరుస్తున్నామని తెలిపారు.

## హ్యుండయ్‌లో మరో ఎలక్ట్రికల్ కారు

**ప్రారంభించిన సీఈవో అనిత ప్రాసాద్**



**బోడుప్పల్-జనంసాక్షి :** మారుతున్న కాలానికి అనుగుణంగా వాహనాలను కస్టమర్లు అందించడమే తమ లక్ష్యమని ప్రముఖ వాహనాల తయారీ షోరూం సీఈవో అనిత ప్రాసాద్ అన్నారు. సోమవారం నాడు మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని హ్యుండయ్ షోరూంలో నూతన ఎలక్ట్రానిక్ క్రేటా వాహనాన్ని అమే ప్రారంభించారు.ఈ సందర్భంగా అమే మాట్లాడుతూ హ్యుండయ్ షోరూం లో నూతనంగా తీసుకువచ్చిన క్రెటా వాహనంలో అనేక అధునాతన సదుపాయాలు ఉన్నాయని అన్నారు.కాలుష్య రహితమైన ఈ వాహనంలో అత్యాధునిక పికప్ కలిగి ఉన్న ఈ వాహనంలో కేవలం 80 నిమిషాల్లో బ్యాటరీ చార్జింగ్ అవుతుందని తెలిపారు.ఈ వాహనంలో ఒక్కసారి రిచర్జ్ అయితే 475 కిలోమీటర్లు మైలేజ్ వస్తుందని తెలిపారు.ఈ వాహనం ఖరీదు సుమారు 20 లక్షల వరకు ఉంటుందని షోరూం మేనేజర్ లక్ష్మణ్ తెలిపారు.

## నవీన ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసం




**కొడంగల్, ఫిబ్రవరి 03( జనం సాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో నవీన ఆదర్శ హైస్కూల్ లో శ్రీ పంచమి సరస్వతి దేవి జయంతి పురస్కరించుకొని ముందుగా సరస్వతి దేవి పూజ నిర్వహించి విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ డి వెంకటయ్య, స్కూల్ ప్రిన్సిపాల్ డివి. నరేష్ రాజ్ ,వైస్ ప్రిన్సిపల్ సంతోష, ఉపాధ్యాయుల బృందం , విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.అక్షరాభ్యాసం నిర్వహించిన విద్యార్థులకు ఫీజు లో 50 శాతం రాయితీ ఉంటుంది అన్నారు. అక్షర బ్యాసం తో నేటి నుంచి 2025-2026 కు అడ్మిషన్లు ప్రారంభమయవని డివి.నరేష్ రాజ్ తెలిపారు.




ఈనెల 7న లక్ష డప్పుల కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి తెలిపారు. ఎమ్మార్పీఎస్ తలపెట్టిన వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి మాదిగ విద్యార్థి సంఘాలన్నీ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

**ఉప్పల్ ఫిబ్రవరి 3 (జనం సాక్షి):**



సదరం సర్టిఫికెట్ జారీ చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఫిబ్రవరి 5వ తేదీ వరకు మీ సేవా కేంద్రాల్లో సదరం సర్టిఫికెట్ కోసం స్లాట్ బుక్ చేసుకోవాలని ఉప్పల్, నాగోల్, ఎల్బీనగర్ అధికారులు తెలిపారు. మీసేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకుంటే తేదీ, సమయం కేటాయిస్తారని పేర్కొన్నారు. అంధులకు సరోజిని దేవి కంటి ఆసుపత్రి, ఇతరులకు మలక్పేట ఏరియా ఆస్పత్రిలో సదరం క్యాంపు జరగనుంది.

**ఉప్పల్ ఫిబ్రవరి 3 (జనం సాక్షి):**

## విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న విజ్ఞాన భారతిస్కూల్ యాజమాన్యం

**మేడ్చల్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**

**శామీర్ పేట్ (జనంసాక్షి) :** విజ్ఞాన భారతి స్కూల్ యాజమాన్యం ఉన్నత చదువులతో పాటు విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు న్న కరెస్పాండెంట్ హన్మంత్ రెడ్డిని మేడ్చల్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకం గా అభి నందించారు. సోమవారం రోజు శ్రీ విజ్ఞాన భారతి హై స్కూల్ తుంకుంటలో ఎం ఎస్ రెడ్డి లాయన్స్ కంటి అస్పత్రి మౌలాలి వారి సహకారంతో ఏర్పాటు చేసినటువంటి ఉచిత ఐ చెకప్ క్యాంపును మేడ్చల్ జిల్లా గ్రంథాల యం చైర్మన్ బొంగునూరు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. అనం తరం విజ్ఞాన భారతి పాఠశాలలో నిర్వహించినటువంటి వసంత పంచమి అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులచే అక్షరాభ్యాసము చేయించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ రెడ్డి ఐ హాస్పిటల్ చైర్మన్



చింతల రామచందర్, ప్రైవేట్ స్కూల్ రాష్ట్ర అసో సియేటెడ్ ప్రెసిడెంట్ రామేశ్వర్ రెడ్డి, ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోనె హన్మంత్ రెడ్డి, విజ్ఞాన్ గ్రూప్ స్కూల్స్ కరస్పాండెంట్ ఛెంబడి జంగారెడ్డి ,ప్రిన్సిపల్ గోనె సంగీత పాఠశాల ఉపాధ్యాయులు, ఐ హాస్పిటల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్సీల అభ్యున్నతికి కృషి

**మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్**



**కేశంపేట్ , ఫిబ్రవరి 3 ( జనం సాక్షి) :** రాష్ట్రంలో ఉన్న ఎస్సీ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుందని మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్ అన్నారు. మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ వీరేష్ అధ్యక్షతన మండల నాయకులు విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడు తూ... ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో మండలంలోని వివిధ గ్రామాల్లో ఎస్సీ సబ్ ప్లాన్ లో భాగంగా ఎస్సీ కాలనీలలో సిసి రోడ్లు , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం ఒక కోటి నలభై ఎనిమిది లక్షల సిఆర్ఆర్ నిధులు మంజూరైనట్టు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుతో పాటు గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం జరుగుతు ందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 13 నెలలలోనే మండలం లోని గ్రామాలలో సిసి రోడ్లు , కమ్యూనిటీ హాల్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం ఏడు కోట్ల రూపాయల నిధులు మంజూరైన ట్టు వివరించారు. మండలంలో డిగ్రీ కళాశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరడం జరిగిందన్నారు. కొత్తపేట నుండి మురళి నగర్ వరకు, కొత్తపేట నుండి చౌలపల్లి గ్రామాలకు రీబీటీ కోసం నిధుల మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరగా సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. మండల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పంచాయ తీరాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీస కరుణాకర్ రెడ్డి, లంకాల సురేష్ రెడ్డి, వై. గిరి యాదవ్, యస్. రూప్లా నాయక్, రావుల పెంటయ్య, కోడూరు రాములు, రమేష్ నాగిళ్ల భాస్కర్, తుమ్మల గోపాల్, బండెల రాజేందర్ రెడ్డి, వన్నాడ మనోహర్ గౌడ్, ఐలాపురం హరీశ్వర్ రెడ్డి, కడ్తాల శ్రీధర్, ఎండి ఉస్మాన్, గ్యార సురేష్, ప్రకాష్ గౌడ్, భీమయ్య పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో తొలిసారిగా భారీ డ్రోన్ షో

- **ఎల్‌బి నగర్‌లో కామినేని ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహణ**
- **క్యాన్సర్‌పై అవగాహనకు 200 డ్రోన్లతో షో**
- **పాల్గొన్న కామినేని ఆస్పత్రి సీఓఓ డాక్టర్ గాయత్రి**

**ఎల్బీనగర్ , ఫిబ్రవరి 3,( జనం సాక్షి):** క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించేందుకు ఎల్ బి నగర్ రాక్టౌన్ రెసిడెంట్స్ కాలనీలోని జీడీ గోయెంకా పాఠశాలలో కామినేని ఆస్పత్రి ఆధ్వర్యంలో 200 డ్రోన్లతో నిర్వహించిన భారీ డ్రోన్ షో విజయవంతమైంది. మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినం నేపథ్యంలో ఈ వినూత్న కార్యక్రమం నిర్వహి ంచారు. క్యాన్సర్ను త్వరగా గుర్తించడం, వెంటనే చికిత్స చేయించు కోవడం లాంటి అంశాల ప్రాధాన్యం గురించి సాధారణ ప్రజలందరికీ అవగాహన కల్పించేందుకు అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానంతో ఈ డ్రోన్ షో ఏర్పాటు చేశారు. ఎల్ బి నగర్, నాగోల్, చైతన్యపురి తదితర ప్రాంతాలకు చెందిన పలువురు పాఠశాల విద్యార్థులు, ప్రజలు కలిసి దాదాపు 5 వేల మందికి పైగా హాజరై ఈ డ్రోన్ షోను చూసారు.

ఈ కార్యక్రమంలో కామినేని ఆస్పత్రి సీఓఓ డాక్టర్ గాయత్రీ కామినేని, సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజి స్టులు డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ జి. అవినాష్ రెడ్డి, కన్సల్టెంట్ ఈఎన్ టి, హెడ్ అండ్ నెక్ ఆంకాలజీ సర్జన్ డాక్టర్ హర్ష సూరి, సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్టు డాక్టర్ ఎస్ జయంతి, సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్టులు, హెమటాలజిస్టులు డాక్టర్ ఎం. శ్రీనివాస్, డాక్టర్. పి. వెంకటసింహ, సీనియర్ కన్సల్టెం ట్ రేడియేషన్ ఆంకాలజిస్టు డాక్టర్ కిరణ్కుమార్ అన్నంరాజు, కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్టు డాక్టర్ స్రవంత్ కమ్మట పాల్గొని, క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, దానికి ఉండే కారణాలు, నివారించగలిగే అవకాశాలు, చికిత్స విధానాలు అన్నింటిపైనా హాజరైనవారందరికీ అవగాహన కల్పించారు.

# బీసీ రిజర్వేషన్ 42 శాతానికి మించి ఇస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటనను స్వాగతిస్తున్నం

- **బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్**



**హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 03 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీ కులగణన నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి తగ్గదని అవసరమైతే అంత కంటే ఎక్కువగా ఇద్దామని ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఆనందం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ అనంతరం, కులగణన జరగడం చారిత్రాత్మక అంశమని అన్నారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో యావత్ బీసీ సమాజం బీసీ యువత వెనకబడిన తరగతుల గ్రామ పంచాయతీలకు ప్రతినిధులను ఎన్నుకొని రాహుల్ గాంధీ, సోనియా గాంధీకి బహుమతిగా ఇద్దామని పిలుపునిచ్చారు.ఇప్పటికే కుల గణన నివేదిక పూర్తి కావడం బీసీ రిజర్వేషన్లపై నివేదిక సిద్ధం చేసిందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అమలు చేసి తీరుతుందన్నారు. వార్డులు, పంచాయతీల, వారీగా బీసీ రిజర్వేషన్లకు బీసీ డెడికేటెడ్ కమిషన్ సిఫార్సులు చేయడం దానికి అనుగుణంగా ప్రభుత్వపరంగా రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ప్రకటించడం జరిగిందని అన్నారు. ఒకవేళ బీసీలకు ప్రభుత్వ పరంగా స్థానిక సంస్థలలో కానీ విద్య, ఉద్యోగాల పరంగా కానీ రిజర్వేషన్లు అమలు చేస్తే, న్యాయపరమైన చిక్కులు వచ్చే అవకాశం కచ్చితంగా ఉంటుందని, కావున ముందు స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేసి చూడాలని ముఖ్యమంత్రి ఒక ప్రణాళికగా పెట్టుకున్నారని అన్నారు. పంచాయతీల వారీగా, వార్డుల వారీగా, బీసీ అభ్యర్థులను నిలబెట్టేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుందని అదే పార్టీ నిర్ణయం అని రాహుల్ గాంధీ ఆలోచన కూడా ఇదే అని, మంత్రులు ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో బలంగా తీసుకొని వెళ్లాలని, బీసీలకు రాజకీయపరంగా మన పార్టీ రిజర్వేషన్లు అమలు చేస్తే మిగిలిన పార్టీలం కూడా తప్పకుండా అమలు చేయవలసి వస్తుందని దీనితో న్యాయం జరిగేది బీసీ బిడ్డలకే అన్నారు. బీసీలకు తగిన స్థాయిలో రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది ఎట్టి పరిస్థితులలోను బీసీ రిజర్వేషన్ అమలు చేసిన ఘనత కూడా మా పార్టీ తీసుకుంటుందని ఆ దిశగా ప్రచారం చేయాలని కిందిస్థాయి కార్యకర్తలను కోరారు.

## బిఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ విశ్వకర్మల అభ్యున్నతికి తోడ్పాటు అందించాం

**ఎల్బీనగర్ ఫిబ్రవరి 03( జనం సాక్షి ):** తెలంగాణ రాష్ట్రంలో కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్నటువంటి విశ్వకర్మల, మనమయ అభ్యున్నతికి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తోడ్పాటు లభించిందని విశ్రాంత ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ కేకే గార్డెన్‌లో తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ మనమయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 40వ వార్షికోత్సవ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి తల్లోజు ఆచారి, సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి, కలిసి ఆయన పాల్గొన్నారు.